# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగాసాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 21,43,492.


సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 26, ఏప్రిల్ 2024 పేజీలు - 8


# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## సంఘటనా స్థలంలోనే ఆరుగురు మృత్యువాత

## నలుగురికి గాయాలు











కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పట్టణ శివారు శ్రీరంగాపురం – దుర్గాపురం వద్ద గురువారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన శ్రీకాంత్ పది సంవత్సరాలుగా కారు డ్రైవింగ్ వృత్తి చేస్తూ హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. శ్రీకాంత్‌కు భార్య నాగమణి, కుమార్తెలు లాస్య, లావణ్య ఉన్నారు. లాస్యకు విజయవాడ గుణదలలో చెవులు కుట్టించే నిమిత్తం బంధువులు మాణిక్యమ్మ, చందర్‌రావు, కృష్ణంరాజు, స్వర్ణ, పిల్లలు కౌశిక్, కార్తీక్‌తో కలిసి హైదరాబాద్ నుండి కారులో బయల్దేరారు. శ్రీరంగాపురం స్టేజీ వద్ద ఆగిఉన్న లారీని ఢీకొట్టారు. దీనితో శ్రీకాతం, లాస్య, బంధువులు మాణిక్యమ్మ, చందర్ రావు, కృష్ణంరాజు, స్వర్ణ సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. శ్రీకాంత్ భార్య నాగమణి, లావణ్య, బంధువుల

మిగతా 2లో

# కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులకు స్వాగతం పలికిన హరిచందన



*నల్గొండ జిల్లా బ్యూరో*

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ (2010) ఐఏఎస్ బ్యాచ్ అధికారి గురువారం జిల్లాకు వచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తన చాంబర్లో పుష్పగుచ్ఛం అందజేసి సాధారణ పరిశీలకులకు స్వాగతం పలికారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ లోక సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లాలోనే ఉండి ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్, నల్గొండ లోకసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారితో కలిసి రిటర్నింగ్ అధికారి గదిలో లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లాకు నియమితులైన పోలీస్ పరిశీలకులు అమోఘ్ జీవన్ గాంకర్, ఐపిఎస్ (2011) బ్యాచ్ అధికారికి జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకగా,అనంతరం వీరు లోకసభ ఎన్నికల నిర్వహణపై చర్చించారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి సాధారణ పరిశీలకులకు పుష్పగుచం అందజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# డీల్ రూ. 1లక్ష

## ఉన్నతాధికారి పేరుతో వసూలు చేసినట్లు

## చివ్వెంల ఎంపీడీవో కార్యాలయంలో ఆరోపణలు

## ఎదుర్కొంటున్న వ్యక్తితో రహస్య మంతనాలు

## చక్రం తిప్పిన అదే కార్యాలయ వివాదాస్పద అధికారి

## ఇటీవల గుంజలూర్‌కు చెందిన గ్రామ అధికారిపై భారీగా ఆరోపణలు

## బయటపడకుండా ఉండేందుకు ఈ డీల్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : చివ్వెంల ఎంపీడీవో కార్యాలయంలో ఇటీవల ఆరోపణలు ఎదుర్కొన్న గుంజలూరు గ్రామ అధికారిని కాపాడేందుకు రూ. 1లక్ష డీల్ జరిగినట్టు భారీగా ఆరోపణలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ గ్రామాధికారి అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి ఓట్లు పడకుండా చేశాడని, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికాడని ఇటీవల భారీ ఎత్తున ఆరోపణలు రావడంతో ఇతనిపై గ్రామంలో పలువురు బహిరంగంగానే విమర్శలు చేశారు. దీంతో తాను ఉద్యోగినని మరిచి గ్రామానికి చెందిన మూడు సోషల్ మీడియా గ్రూపుల్లో అతను విచక్షణారహితంగా పోస్టులు పెట్టాడు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు, ఈ అధికారి బాధితులు పెద్ద ఎత్తున ఇతనిపై వ్యతిరేకంగా పోస్టులు పెట్టారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున అధికారిగా సంయమనం పాటించకుండా ఇలా పోస్టులు పెట్టడం ఏంటని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని అదునుగా చేసుకున్న ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు కొందరు అతని కార్యాలయానికి పిలిపించి ఉన్నతాధికారి పేరుతో రూ. 1లక్ష డీల్ చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ రూ. 1లక్షలో బుధవారం రూ. 60 వేలు మిగతావి రూ. 40వేలు శనివారం నాడు అప్పగిస్తానని హామీ ఇచ్చి ఉద్యోగాన్ని కాపాడుకున్నట్లు కార్యాలయ ఉద్యోగులు కొందరు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు... ఈ డీల్ ను అదే కార్యాలయంలోని మూడో స్థాయి ఉద్యోగి(గ్రీన్ టీ అధికారిగా) పిలవబడే ఓ వివాదాస్పద అధికారి సెటిల్మెంట్ చేసినట్టు విమర్శలు ఉన్నాయి. డీల్ ముగిసినాక సూర్యాపేట కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ బార్‌లో అర్ధరాత్రి వరకు దావత్ ఇచ్చినట్లు ఈ దావత్ గ్రీన్ టీ అధికారి, జూనియర్ అసిస్టెంట్ తో పాటు ఓ ఇద్దరు అటెండర్లు కూడా హాజరైనట్లు సమాచారం.

మిగతా 2లో

# జిల్లాకు వ్యయ పరిశీలకులుగా కళ్యాణ్ కుమార్ దాస్

*నల్గొండ జిల్లా బ్యూరో*

గురువారం నల్గొండ జిల్లాకు లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియమితులైన (2010) ఐఏఎస్ బ్యాచ్ అధికారి మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ జిల్లాకు వచ్చారు. వీరు లోక సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలోనే ఉండి లోకసభ ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తారు. జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేస్తారు. 9867383846 సెల్ ఫోన్ నెంబర్లో అందుబాటులో ఉంటారు. జిల్లాకు పోలీసు పరిశీలకులుగా (2011 )ఐపిఎస్ బ్యాచ్ అధికారి ఆమోఘ్ జీవన్ గాంకర్ నియమితులు కాగా, వీరు సైతం జిల్లాకు చేరుకున్నారు. వీరు పోలీస్ అతిథి గృహంలో ఫోన్ నెంబర్ 9922924971లో అందుబాటులో ఉంటారు. కాగా ఇదివరకే జిల్లాకు వ్యయపరిశీలకులుగా కళ్యాణ్ కుమార్ దాస్ (2012) బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి జిల్లాకు వచ్చారు.



# పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా ఓటు వినియోగించుకోవాలి

## ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్



*నల్గొండ జిల్లా బ్యూరో*

లోక సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్రావు సూర్యవంశీ, ఐఏఎస్ పోలీసు పరిశీలకులు అమోఘ్ జీవన్ గాంకర్‌ను జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఐఏఎస్, జిల్లా ఎస్పి చందనా దీప్తి ఐపిఎస్ జిల్లా కలెక్టర్ చాంబర్లో పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలు శాంతి యుతంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు వినియోగించుటకు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా తీసుకుంటున్న భద్రతా చర్యలు, ఓట్లర్లను ప్రలోభ పెట్టే డబ్బు మద్యం, నగదు కట్టడి తదితర అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వట్టిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బిక్షమాచారి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వట్టిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సల్వోజి బిక్షమాచారి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మండల మహిళ నాయకురాలు మెండు దీపికా రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రి య నిర్వహించారు. అనంతరం భిక్షామాచారి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డికి, మెండు దీపికా రెడ్డికి, రాందాస్ శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేదరి యాదయ్య కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

# బి ఫామ్ అందచేసిన బీజేపీ నాయకులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గారి తరుపున నామినేషన్ తో పాటు బీఫామ్ ను జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ ఆఫీసర్ కి అందజేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా కోశాధికారి ఫకీర్ మోహన్ రెడ్డి నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ గద్దం మహేష్.

# డీల్ రూ. 1లక్ష

(మొదటిపేజీ తరువాయి)

గుంజలూరు గ్రామ అధికారి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అధికార పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున ఒత్తిడి పెరిగిందని సాకు చూపిస్తూ అతని వద్ద నుండి వసూలు చేసిన అక్రమ సొమ్ములో అసలు ఎవరెవరికి వాటా ఉంది. తీసుకున్న వారు ఎవరు బయటకి తేలాల్సి ఉంది. నిజంగా ఉన్నతాధికారికి ఇచ్చారా అయితే ఆ ఉన్నతాధికారి ఎవరూ రహస్యంగా మంతనాలు చేయాల్సిన అవసరం ఏమిటి ఇవన్నీ విచారణ చేస్తే గాని ఒక్కొక్కటిగా బయటికి రావని కొందరూ బహిరంగంగానే విమర్శిస్తున్నారు. స్వయంగా తనకు రూ.1లక్ష వేస్ట్ అయ్యాయని పోతేపోయినవి అని ఉద్యోగమైన ఉందని స్వయంగా ఆ ఉద్యోగి అదే గ్రామంలోని తన అనుచరులు వద్ద గొప్పలు చెప్పుకుంటున్నట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్కటిగా బయటకు వచ్చి ఆ ఊరంతా ఇదే ముచ్చట నడుస్తోంది.

***విచారణ చేస్తే బయటపడే అవకాశం....***

రూపాయలు లక్ష డీల్ పై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపడితే అసలు దోషులు బయటపడే అవకాశం ఉంది . ప్రభుత్వ అధికారిగా ఉద్యోగ విధులు మరిచి ఎలక్షన్ కోడ్ సమయంలో సోషల్ మీడియాలో పోస్టులు చేసినా ఇంతవరకు అధికారులు స్పందించట్లేదంటే ఈ ఆరోపణలు నిజమేనని అని ప్రజలు నమ్మే అవకాశం లేకపోలేదు. ఇలాంటివి ప్రజలు నమ్మకుండా ఉండాలంటే తప్పకుండా విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకొని ఆ శాఖకు మచ్చలేకుండా ఉన్నతాధికారులు నిజాయితీ నిరూపించుకోవాల్సి ఉందని పలువురు మేధావులు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య

## ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తామని ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను సన్మానించిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కార్పొరేట్ కళాశాలల్లో అనుభవం ఉన్న లెక్చరర్లతో విద్యాబోధన చేయిస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి వి లెక్చరర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సంతాపం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : దుర్గాపురం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే పద్మావతి మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

***కోదాడలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు కృషి .. ఎమ్మెల్యే పద్మావతి***

జాతీయ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కోదాడలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు.

# నల్లబండగూడెం సాయి మందిరంలో పూజలు, అన్నదానం



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయి మందిరంలో పూజలు, అన్నదానం నిర్వహించారు. గురువారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, భక్తులు, శరభయ్య, అర్చకుడు సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నడిగూడేంకు చెందిన నమ్రత ఇంటర్ ఫలితాల్లో స్టేట్ థర్డ్ ర్యాంకు



నడిగూడేం,మేజర్‌న్యూస్:ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నడిగూడేం కు చెందిన గునుగుంట్ల నమ్రత ఎంపీసీ విభాగం లో 992/100 మార్కులు సాధించి స్టేట్ థర్డ్ ర్యాంకు కైవసం చేసుకుంది. నమ్రత నల్గొండ గౌతమి కళాశాల లో ఇంటర్ పూర్తి చేసింది. ఈ సంధర్బంగా తల్లి దండ్రులు గునుగుంట్ల రమేష్,విజయ లక్ష్మి దంపతులు ,గునుగుంట్ల గునుగుంట్ల నాగరాజు,మహా లక్ష్మి,గునుగుంట్ల బాబు,అనీత లతో పాటు గ్రామస్థులు స్టేట్ ర్యాంకు సాధించి గ్రామానికి వన్నె తెచ్చిన నమ్రత ను అభినందించారు.

# ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులు అందిచాలి

## తహసిల్దార్ హేమామాలిని





నడిగూడేం,మేజర్‌న్యూస్:ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులు అందిచాలని తహసిల్దార్ హేమామాలిని అన్నారు.గురువారం తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోల సమావేశంలో ఆమే మాట్లాడారు. మండల వ్యాప్తంగా 29 పోలింగ్ స్టేషన్‌లలో ప్రతి ఓటర్ కు పంపిణి చేయనున్నట్లు తెలిపారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలు గాయాలపాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరికి అవసరమైన చికిత్స అందిస్తున్నారు.

***సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే***

ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోదాడకు చేరుకున్నారు. ప్రమాదస్థలిని పరిశీలించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఆర్డీఓ సూర్యనారాయణ, సీఐ రాము, అధికారులు పాల్గొన్నారు.

***ప్రభుత్వాస్పత్రికి చేరుకున్న శ్రీకాంత్ బంధువులు***

ప్రమాదంలో మృతి చెందిన శ్రీకాంత్ స్వగ్రామం కోదాడ మండలం చిమిర్యాల కావడంతో విషయం తెలుసుకున్న వెంటనే గ్రామస్తులు భారీగా ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. బంధువులు, గ్రామస్తుల రోదనలతో విషాద వాతావరణం నెలకొంది.

# రక్త మోడుతున్న జాతీయ రహదారి

## కోదాడ నియోజకవర్గ ముఖద్వారాం మాధవరం నుండి కోదాడ శివారు వరకు నిత్యం ప్రమాదాలే

## యమపురిగా మారుతున్న ముకుందాపురం

## వందాల మందిని బలిగొన్న మునగాల టూ కోదాడ జాతీయ రహదారి





మునగాల,మేజర్‌న్యూస్: మునగాల టూ కోదాడ జాతీయ రహదారి పై నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇటీవల తెల్లవారి తే మృత్యు సంఘటనలే విన పడుతున్నాయి.ఏడాది లొ వంద లాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఎంతో మంది క్షతగాత్రులు అవుతున్నారు.గత 20 రోజులుగా ప్రమాదాలు ఎక్కువయ్యాయి.ప్రదానంగా రోడ్డు పై ఆగి ఉన్న లారీలను కార్లు ఢీ కొట్టి ప్రమాదాలు జరుగుతన్నాయి.మరి కొన్ని సంఘటనలు ఆటో లు లారీ లు,ద్వి చక్ర వాహనాలు లారీ,కారు ఢీ కొట్టిన సంఘటన లు జరుగుతున్నాయి.ఇటీవల ముకుందాపురం వద్ద ఆగి ఉన్న లారీ కిందికి కారు దూసకెళ్ళిన సంఘటన లో యువ దంపతుల మృతి చెందారు.రెండు రోజుల క్రితం ప్రవేట్ ట్రావేల్స్ బస్సు మునగాల లో ఇంటి మీదికి దూసకెళ్ళి ప్రయాణికులకు గాయాలయ్యాయి.కాగా గురువారం తాజాగా కోదాడ శివార్ల కు ఆగి ఉన్న లారీ ని కారు ఢీ కొట్టి ఏకంగా ఆరు గురు మృతి చెందారు.

యమపురిగా మారుతున్న ముకుందాపురం...మునగాల మండలం అత్యదిక ప్రమాదాలు జరిగే గ్రామంగా ముకుందాపురం రికార్డు ల్లోకి ఎక్కింది.ఇటీవ ల జరిగిన ప్రమాదాలన్ని ముకుందాపురం మునగాల, ఆకుపాముల

మధ్య లొ జరుగుతన్నాయి.గత ఏడాది క్రి తం నడిగూడేం మండలం రామ చంద్రపురం కు చెందిన ఇద్దరు యువకులు ముకుందాపురం వద్దే ద్వి చక్ర వాహనానికి కారు ఢీ కొట్టి ప్రాణాలు వదిలారు.ఆ కుటుంబాలు నేటి వరకు కోలుకోలేదు.ఈ మధ్య కూదా బేతవోలు కు చెందిన రైతు ఎరువులకని వచ్చి ముకుందాపురం వద్దే రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు.

***ముకుందాపురం వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేయాలి***

జాతీయ రహదారి పై ముకుందాపురం గ్రామంలో గ్రామనికి ఇరు వైపులా చెక్ పోస్టు పెట్టి కేవలం ప్రమాదాల నివారణ కు వాహానాలు నిలిపి వేగాన్ని తగించుకోవాలని నిత్యం సిబ్బంది హెచ్చరించాలి.డేంజర్ జోన్ గాగుర్తించి రెడ్ లైట్లు అవసర మైతే రోడ్డు అడ్డంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.స్పీడ్ గన్ వాహనం ఈ గ్రామ పరిధి లోనే ఉంచి జరిమానాలు అక్కడికక్కడే వేయాలి .ఈ చర్యలు చేపట్టక పోతే రోడ్డు పై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది.

# ఈ ప్రాంతాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం




మోత్కూరు, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు, ఈ ప్రాంతాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలంటూ ఎమ్మెల్యే మందుల సామేల్ తో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, తెలంగాణ రాష్ట్రం కోసం అనేక పోరాటాలు నిర్వహించినట్లు, పార్లమెంట్‌లో కొట్లాడినట్లు వివరిం చారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తరిమికొట్టారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పరిపాలించి, దోపిడి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. మోడీ 10 ఏళ్ల పాలనలో పేద ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డిని పొల్లుపుల్లుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్ డిపో తో పాటు పరిశ్రమ ఏర్పాటు చేపించనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ మరొకసారి ప్రధాని మంత్రి అయితే మన 75 సంవత్సరాల భారత దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోల్పోతామన్నారు. 500 కోట్లు ఖర్చు చేసుంటే లక్షల ఎకరాలలో నీరు అందేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమీషన్ల కోసం లక్ష యాభై వేల కోట్లు ఖర్చుచేసి కాళ్ళేశ్వరం ప్రాజెక్టు నిర్మి0స్తే ఈరోజు ఆ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకి పాలనపై చిత్తశుద్ధి లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువ లను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ లో ప్రజల కోసం సమస్యలపై గళం విప్పనున్నట్లు తెలిపారు. తాను మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డనని ఇక్కడ వారి కష్టాలు తనకు తెలుసని వాటిని పరిష్కరించినట్లు తెలిపారు. 2015 నుండి 2023 వరకు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని పార్లమెంటులో హామీ ఇస్తూనే ఉన్నారు, కానీ నేటి వరకు అమలు చేయలేదన్నారు. ప్రధాని మోడీ హయాంలో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలు తీవ్రంగా నష్టపోయాయని ఆరోపించారు . రైతులకు రెట్టింపు ఆదాయం కాదు కదా, కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఉపాధి హామీ పని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీనని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కైలాష్ నేత, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ బాల లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పైళ్ల సోమిరెడ్డి, రామచంద్రు గౌడ్, సిపిఐ నాయకులు దామోదర్ రెడ్డి, చంద్రయ్య, బాలరాజు గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిస్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సూర్య



# గుత్త పై కిషోర్ కుమార్ విమర్శలు త్రీవంగా ఖండిస్తున్నాం




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అనుచరులు మీడియా సమావేశం నిర్వహించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పైన సంచలన ఆరోపణలు చేశారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పైన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిజ్ఞానం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి గాని, వయస్సు గాని లేని చిల్లర వ్యక్తి గాదరి కిషోర్ అని అన్నారు. ఒక ఉపాధ్యాయుని కొడుకై ఉండి కనీసం వయసులో తన తండ్రి కన్నా పెద్దవాడిని గౌరవించే కనీస సంస్కారం లేని నీచుడు కిశోర్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటిలో వేలాది మంది చేసిన ఉద్యమాలను ఆయనే చేసినట్లు తన ఖాతాలో వేసుకొని, తన వెంట నడిచిన స్నేహితులను సైతం నిలువునా ముంచింది ఎవరికి తెలియదా ? ఉద్యమ కారుడినని, ఆ కోటాలో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని, గెలిచి నీ తుంగతుర్తి ప్రాంతానికి నువ్వు చేసింది ఏమి లేదు. ప్రజలకుని చరిత్ర అంత తెలుసు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ఘోరంగా ఓడించి, తరిమికొట్టారన్నారు కేవలం ఇసుక దందానీ వృత్తిగా మార్చుకొని వందల కోట్లు సంపాదించిన ప్రబుద్ధిడన్నారు. తెలంగాణ ఉద్యమ సమయములో, ఉధ్యమం పేరు చెప్పుకొని రాజకీయ నాయకుల ఇండ్ల చుట్టూ తిరిగి చందాలు వసూలు చేసి ని సొంతానికి వాడుకున్నా చిల్లరగాడని అన్నారు. అలాగే కనగల్ జడ్పిటీసీ చిట్ల వెంకటేశం, బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నేతలు ఐతగోని స్వామి గౌడ్, అనీష్, మాట్లాడుతూ " ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ పతనానికి ప్రదాన కారుకుడివే కిషోర్‌నని, అధికారులను వేధించి వసూళ్ళు చేసిండని ఆరోపించారు. మహిళ లోకల్ బాడీస్‌లోని మహిళా ప్రజా ప్రతినిధులను మరియు మహిళా కార్యకర్తలపైనీ అసభ్యకర ప్రవర్తన మరియు వేధింపులు వాస్తవము కాదా ? అదేవిధంగా పార్టీల్లో పలు పదవులను అమ్ముకున్న ఘనత గాదర్ కిషోర్ కే వర్తిస్తుందన్నారు .తుంగతుర్తి నియోజకవర్గంలో, తిరుమలగిరి మండలం దళిత బంధు పథకంలో తన బినామీలకు మరియు అనుచరులకు ఇప్పించి కోట్ల అవినీతికి పాల్పడిన విషయం వాస్తవము కాదా తుంగతుర్తి నియోజకవర్గంలో కోకొల్లలుగా మాట్లాడుకుంటున్నారని, దళిత బిడ్డ అని చెప్పుకునే నీవు నీ సామాజిక వర్గంలో ఉన్నవారిని కూడా ఎదగనీయకుండా వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులని బనాయిస్తూ వ్యవహరించిన వ్యక్తి కిషోర్ అన్నారు. మీకు అనుకూలమైన కలెక్టర్ ను రంగారెడ్డి జిల్లాలో పెట్టుకొని కుంట్లూరు గ్రామా శివారులో భూ అక్రమ దందా చేసిన విషయం ఆంధ్రజ్యోతి పత్రిక లో ప్రచురించిన విషయం వాస్తవము కాదా ? అక్రమ భూముల కొనుగోలులో కుటుంబ సభ్యులను విడదీసి వారి మరణాలకు కారణమై అట్టి పాపాన్ని మూట కట్టుకున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ని బినామిలా రైస్ మిల్లులకు పంపింది నిజం కాదా ? దొంగ నోట్ల కేసులు, ఇసుకదందాలు, భూ కబ్జాలు, బ్లాక్ మెయిల్ చేసి అడ్డగోలుగా సంపాదించిన పెద్ద లుచ్చ అని తిట్టారు .నీస్థాయి మరిచి చిన్నా, పెద్దా తేడా లేకుండా మాట్లాడితే ప్రజలు తరిమి కొడతారు జాగ్రత్తనని, రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లుల యజమానులను బెదిరించి, పిడియస్ బియ్యం అమ్ముకుని కోట్లకు కోట్లు సంపాదించడని ఒక సామాన్య, సాధారణ వ్యక్తి చేతిలో తుక్కు తుక్కు గా ఓడిపోయిన ఆయనకు సిగ్గు రాలేదని, మరోసారి గుత్తా సుఖేందర్ లాంటి వ్యక్తి మీద ఒక్కమాట మాట్లాడిన నాలుక కోసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. గాదరి కిషోర్ అవినీతి చిట్టా, చేసిన దందాలు వివరాలు, బాగోతం మొత్తం బయటపెడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, కనగల్ జడ్పిటీసీ చిట్ల వెంకటేశం, బి ఆర్ యస్ సీనియర్ నేతలు, ఐతగోని స్వామి గౌడ్, వెంకటేశ్వర్ రావ్, గోపాల్ రెడ్డి, యామ దయాకర్, హరికృష్ణ, మునాసు వెంకన్న మాజీ జడ్పీటీసీ సజీవ, చిల్కరాజు శ్రీనివాస్, బకారం వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, చెన్నగోని యాదగిరి, మైనారిటీ బిఆర్ఎస్ లీడర్స్ అనీష్ ముక్తాదర్, హన్ను తదితరులు పాల్గొన్నారు.

# వివాహ ఖర్చులకు అర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన వడ్డేమల్ల లావణ్య తల్లిదండ్రులను ఇరువురు కోల్పోయి అనాధ అయింది. వడ్డేమల్ల లావణ్య వివాహ చేసుకుంటున్న విషయం తెలుసుకున్న మునుగోడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ వివాహ ఖర్చులకోసంరూ.10 వేల ఆర్థిక సాయం అందజేసినారు.

# యాదగిరిగుట్టలో డోర్ స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల సెంటిమెంట్ రాజకీయాలను నమ్మొద్దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం స్థానిక బీర్ల నిలయంలో కాంగ్రెస్ ప్రచార కరపత్రం, డోర్ స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ లౌకిక పార్టీ కాంగ్రెస్ తోనే దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ అందించేందుకు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, బందారపు భిక్షపతి గౌడ్, గుండు నర్సింహా గౌడ్, ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్, గుడ్ల నరేష్, బూడిద మధు తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచార ర్యాలీని విజయవంతం చేయాలి



భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచార ర్యాలీ విజయవంతం చేయాలని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి అన్నారు.గురువారం పురపాలక కేంద్రంలోని ట్రై అండ్ డ్రై హౌస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పట్టణ ,మండల కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచార ర్యాలీ 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్న పట్టణ కేంద్రంలో ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, పట్టణ మండల శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత లవ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్రి నరసింహారెడ్డి, పిసిసి వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ ప్రతినిధి గునిగంటి రమేష్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పకీరు మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బోదాస్ చిన్న ఈదయ్య, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, అని రెడ్డి జగన్ రెడ్డి, నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి ,తడక రమేష్, సూరపల్లి రమేష్, భారత వాసుదేవ్, మెరుగు శశికళ, కుడికాల సృజన పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు చక్కటి అవకాశం

భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతకు బ్యూటీషియన్ కోర్సకుగాను ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మి గురువారము ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కాల పరిమితి కలిగిన ఈ కోర్సుకు విద్యార్హత పదవ తరగతి పాస్ ఉండాలని అర్హత గల 18 నుండి 30 సంవత్సరాలు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్ ,2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు లతో మే 1 న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని వారు తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి కూడా కల్పించనున్నట్లు వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. గురువారం యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో బొమ్మలరామారం మండలం పిల్లిగుండ్ల తండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. పిల్లిగుండ్ల తాండ గ్రామం నుండి బిఅరెస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ మోతి మున్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవ, హచ్య, నరేందర్, శంకర్,తులసమ్మ, రాములు, శ్రీను, దేవేందర్, గబ్బర్ సింగ్, సోమని తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో

# విద్యార్థుల నమోదు పెరుగుదలకు కృషి చేయాలి...!

### - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని విశాల భారతి పాఠశాలలో దోనూరి బుచ్చిరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కందుల మల్లారెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య, టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు తగ్గిపోయి మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయిన పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు సరైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పెరుగుదల నమోదుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల దామోదర్, ఏం సైదులు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు యాదయ్య, జిల్లా కార్యదర్శి కే రవికుమార్, వలిగొండ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే సైదిరెడ్డి, పి.మహేష్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, బంధువులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష మెటీరియల్ అందజేత

## భారత్ మెడికల్ సెంటర్ నిర్వాహకుడు యాదా శ్రీనివాసరావు

## ఆస్క్ వ్యవస్థాపకుడు బల్గూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు భారత్ మెడికల్ సెంటర్ నిర్వాహకుడు యాదా శ్రీనివాసరావు ఉచితంగా రూ.15 వేల విలువైన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆస్క్ వ్యవస్థాపకుడు బల్గూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు మాట్లాడుతూ దాత యాదా శ్రీనివాసరావును అభినందించారు. యలమర్తి శౌరి, బుచ్చారావు, రవికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్య

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బడుగు లక్ష్మయ్యను ప్రధాన కార్యదర్శిగా వర్కాల వెంకటేశంను గురువారం ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, నాయకులు మారగోని అశోక్ గౌడ్, యాట వెంకటేశం, గోవింద చారి, పాశం రఘుపతి, నూనె వెంకటేశం, తడక కోటేశ్వర్, ముత్యాల పాపిరెడ్డి, గోశిక పాండు, గుర్రం నరసింహ, రాజు, సుంకరి జంగయ్య, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, బాలగోని వెంకటేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.



### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరికలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో స్థానిక శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి హన్ను భాయ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు భువనగిరి పార్లమెంటు టిడిపి కార్యదర్శి శిలివేరు నరసింహ, టిడిపి పట్టణ కార్యదర్శి ఎస్.డి వహీదుద్దీన్, తూర్పునూరి బాబు, మాజీ వార్డ్ మెంబర్ ఎండి గని, చిర్రగోని బిక్షపతి, ఎర్ర శ్రీను, ఆసిఫ్, ఎం ఏ నహీం, ఎండి హిమ్రోస్, ఉడుగు శ్రీకాంత్, సందీప్, యశ్వంత్, ఆరిఫ్, ఎండి బాబా, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు చేరినారు. ఈ సందర్భంగా హన్నుబాయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, పబ్బు రాజు గౌడ్, ముగుదాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాదులో స్థానిక శాసన సభ్యులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ సహాయ కార్యదర్శి చెవగోని వెంకటేష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనా మా చేసి కాంగ్రెస్ పార్టీలో చేర డం జరిగింది. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా చెవగొని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా జిబ్లాక్‌పల్లిలో బొడ్రాయి పండుగ



భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లాక్ పల్లి గ్రామంలో గురువారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేకంగా నైవేద్యం వండుకొని మట్టికుండలతో బోనాలను చేసి డప్పు వాయిద్యాలతో తీసుకెళ్లి గ్రామదేవతలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆర్ల లింగ స్వామి యాదవ్, నాయకులు ఆర్ల వెంకటేష్, పగడాల అంజయ్య, రాజు, వెంకటేష్, ఆర్ల శంకర్ యాదవ్, అమనీ గంటి శంకర్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### గ్రామ దేవతల పండుగ మహోత్సవానికి

# ప్రభుత్వ విప్‌కు ఆహ్వాన పత్రిక



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురంలో మే నెలలో 03-05-2024 శుక్రవారం ప్రారంభం కాబోయే గ్రామదేవతల పండుగ మహోత్సవానికి సతీ సమేతంగా విచ్చేయాలని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య గారికి ఆహ్వాన పత్రము గ్రామ ప్రాదేశిక సభ్యులు కర్రే విజయ వీరయ్య గారు అందజేశారు. ఆయన వెంట వేముల మాధవరెడ్డి, కర్రే కృష్ణ, మారబోయిన బాలరాజ్, కర్రె పెద్దోళ్ళు ఐలయ్య గౌడ, మల్లేష్, గుజ్జ ఉపేందర్, శిఖ రమేష్, కర్రె పెద్దోళ్ళ గణేష్, శిఖ రాజశేఖర్, గుల్లేని జహంగీర్, నిమ్మల మహేష్, శిఖ శ్రీకాంత్, పుచ్చుల జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

### అత్యుత్తమ ఫలితాలు సాధించిన

# విద్యార్థులను సన్మానించిన పంచాయతీ కార్యదర్శి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మొగిలి శివతేజ జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీలో 470 /466, మొగిలి మానస 470/ 463 మార్కులను సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శిరీష సదరు విద్యార్థులను వారి తల్లిదండ్రులను గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి ఘనంగా శాలువాతో సన్మానించారు. ప్రోత్సాహంగా 1000 రూపాయలు బహుమతిగా అందజేసి ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వారికి సూచించారు. కాగా విద్యార్థులు యాచారం మండలంలోని జ్యోతిబాపూలే ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు.

# వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## మై హోం ఎస్టేట్ మేనేజర్ సీహెచ్ అశోక్

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మై హోం ఎస్టేట్ మేనేజర్ సీహెచ్ అశోక్ పేర్కొన్నారు. మాజీ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, గ్రౌండ్ వాకర్ సూర్యనారాయణరాజులు రూ.3 వేల విలువైన వాలీబాల్స్ క్రీడాకారులకు అందజేశారు. మై హోం ఎస్టేట్ విష్ణువర్ధన్ రావు, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఖాలిద్ సాబ్, కౌన్సిలర్ ఖాజా, నయీం, అలెక్స్, భాస్కర్ పాల్గొన్నారు.



# దుష్యంత్ ప్రతిభ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీచైతన్యకాలేజీ నల్లకుంట బ్రాంచిలో దుద్దుకూరి దుష్యంత్ 465/470 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచాడు.కాలేజీ ప్రిన్సిపాల్ రాధికారెడ్డి దుష్యంత్‌ను అభినందించారు. దుష్యంత్ తల్లిదండ్రులు వెంకటశోభనాచలం,జ్యోతిప్రసన్న . మంచి మార్కులు వచ్చేలా తీర్చిదిద్దిన కాలేజీ ప్రిన్సిపాల్‌ను దుష్యంత్ తల్లిదండ్రులు ఆత్మీయంగా సత్కరించారు.

# పద్యనాటక ప్రదర్శన



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కల్పనా కళానికేతన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయబారం కర్ణసందేశం పద్యనాటకాల్లోని పలు అంశాలను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ చలనచిత్ర నాటకరంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జొన్నలగడ్డ జగన్ మోహన్‌రావు, బాలనాగేశ్వర్‌రావు, డి.జంగయ్యగౌడ్‌లు తమ నటనతో అబ్బురపరిచారు. ముఖ్యఅతిథిగా డా.ఎంకేరాము (రసమయి)పాల్గొని నటులను అభినందించారు.జస్టిస్ బూర్గుల మధుసూదన్,శ్రీనివాసరావు, విక్కీమాస్టర్‌లు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.

# 11 రోజుల ఇస్కాన్ వారి గీతా క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

### ఈనెల 29 నుంచి మే 11 వరకు నిర్వాహణ

### ఇస్కాన్ సంస్థ కూకట్‌పల్లి కోఆర్డినేటర్స్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పిల్లలలో ఉన్న ఆధ్యాత్మిక భావనలను తిరిగి ఉత్తేజితం చేసేందుకు ఈ వేసవి సెలవులలో గీతా క్యాంపును 11 రోజుల పాటు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ సంస్థ, కూకట్ పల్లి కోఆర్డినేటర్స్ శ్రీ వాణి, రోమ ,విజయలక్ష్మి తెలిపారు. గురువారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 29 నుంచి మే 11 వరకు దూలపల్లి లోని మైసమ్మ గూడా లో ఉన్న డి ఆర్ ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ 11 రోజుల గీతా క్యాంపులో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందజేస్తామని అన్నారు. మంత్ర మెడిటేషన్, రామాయణ, మహాభారత కథలు, నృూఎత్య రూపకాలు, ప్రార్ధనలు , చక్కటి ఆటలను నేర్పిస్తామని చెప్పారు. ఉదయం అల్పాహారము, మధ్యాహ్నము భోజన సౌకర్యాలు కల్పనతో పాటు జంట నగరాలలోని ఏ ప్రాంతము నుండైనా వచ్చేందుకు ఏసి బస్సు సౌకర్యం ఏర్పాటు కల దని వెల్లడించారు. వేసవి తాపము దృూఎష్ట్యా ఏసి రూములలో గీతా బోధన చేస్తున్నామని చెప్పారు. ఆరు సంవత్సరముల వయసు పైబడిన పిల్లలు ఈ క్యాంపులో పాల్గొనవచ్చునని తెలిపారు .క్యాంపు వివరాల కోసం 9440 486792, 98490 19590, 9346373661 లను సంప్రదించవచ్చునని స్పష్టం చేశారు. ఫీజు ప్రతి ఒక్కరుకు రూ. 2500 / గా నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు..

## పరుచూరి రఘుబాబు స్మారక నాటక పోటీలు ప్రారంభం




ముసీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయ స్థాయి నాటక, నాటిక ,నాటకాల పోటీలు-2024'రవీంద్రభారతిలో ప్రారంభమయ్యాయి.డా.పరుచూరి గోపాలకృష్ణ, డాక్టర్ వెంకటేశ్వరరావు,గుమ్మడి గోపాలకృష్ణ,శివపార్వతి, ఆచార్య డీఎస్ఎన్‌మూర్తిలు ఈ సభలో పాల్గొన్నారు. నాటికపోటీల ప్రస్థానాన్ని వివరించారు.పర్యావరణ స్పృహతో 'రాత'నాటికను తొలి నాటికగా ప్రదర్శించారు.నటీనటుల ప్రతిభ ఆకట్టుకుంది. వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ ఈ నాటికను ప్రదర్శించింది. పోలుదాసు శ్రీనివాసరావు ఈ నాటకకు రచన, దర్శకత్వం వహించారు.జేబు చెప్పిన ఊసులు నాటకం, రైతేరాజు నాటిక,బూడిద నాటికలను ప్రదర్శించారు. మూడు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు.

## స్కూల్ ఫార్మసీలో ఆతిథ్య ఉపన్యాసం,







హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : అమెరికా, టీవీస్ లోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ మెడిసిన్లోని ఫార్మకాలజీ విభాగానికి ప్రొఫెసర్ జోహన్నెస్ డబ్ల్యూ.హెల్, డాక్టర్ మేరీ సి.హార్న్ లు గురువారం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ఆతిథ్య. ఉపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స తో కలిసి ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా ఏర్పాటు చేశారు. 'కాగ్నిటివ్ ఫ్లెక్సిబిలిటీ, అటెన్షన్లో ఎల్-టెస్ట్ సీఏ ఛానెల్ సిఎవి 1.2 యొక్క అడ్రినెర్జిక్ రెగ్యులేషన్' అనే అంశంపై ప్రొఫెసర్ జోహన్నెస్ డబ్ల్యూ, హెల్, 'న్యూరోనల్ మెచ్యూరేషన్లో నెవిధ్య సెకైన్, కాచెనిన్ ఇంటరాక్టింగ్ ప్రొటీన్, సెక్షన్ జీ2 యొక్క సంభావ్య పాత్ర' అనే అంశంపై డాక్టర్ మేరీ సి.హార్న్ ప్రసంగించారు. తాము గత రాత్ర హెదరాబాద్ ను సందర్శించానుని, అది తమను ఎంతో ఆకట్టుకున్నదని వారు చెప్పారు. ఇక్కడి నుంచి అమృూఎత్ సర్ సందర్శనకు వెళుతున్నట్టు తెలిపారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించి, సత్కరించగా, స్కూల్ ఆఫ్ లోని బయోటెక్నాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ధృూఎభజ్యోతి చౌదరి వందన సమర్పణ చేశారు.



కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పలు కాలనీ ల లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను వివరిస్తూ తమ అమూల్యమైన ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసుల పోచయ్య గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్, జె కె కాలనీ అధ్యక్షులు శ్యామల రమేష్ గంగాధర్, పొన్నాల రమేష్, బాల్ నర్సింహ,మేకల రాజేష్,శ్రీనివాస్ రెడ్డి,భాను,వెంకట్ పాల్గొన్నారు

# వాగ్గేయకారులకు సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'రాగరాగిణి' సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీ రమణకుమారి, ప్రధానకార్యదర్శి ఎంవీ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో వాగ్గేయకారులు- పద్మశ్రీ డా.శోభారాజు('అన్నమాచార్య భావనా వాహిని' వ్యవస్థాకురాలు, అన్నమయ్యపదకోకిల),కళారత్న,సంగీత సుధానిధి డీవీ మోహనకృష్ణలకు ఆత్మీయసత్కార కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ హాజరయ్యారు. 'భీమన్న సాహితీనిధి' అధ్యక్షురాలు హైమవతి భీమన్న సభాధ్యక్షత వహించారు. తెలుగు భాషా ప్రచార కర్త శైలజ, త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళాజనర్థనమూర్తి,కవి మిత్ర వీవీ సత్యప్రసాద్ పాల్గొంటున్నారు. ఎంవీ రమణకుమారి,జి.వెంకటిబాబు, కే.హిమజ, శశికాంత్ -గాయనీ గాయకులచే సంగీత విభావరి ఆధ్యాత్మిక పరిమళాన్ని చిందింది.. సత్యదేవ్ కీబోర్డు, యు,.యాదగిరి తబల పై వాద్యసహకారాన్ని అందించారు. వక్తలు పద్మశ్రీ శోభారాజు, డీవీ మోహనకృష్ణల ప్రతిభను కీర్తించారు.

## అంబర్ నగర్‌లో అక్రమ నిర్మానం.. నిర్మాణదారుడి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న స్థానిక నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్, అంబర్ నగర్ ఏకశిలా మెడికల్ షాప్ వీధిలో పరిమితులు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికుల ఫిర్యాదుల మేరకు 29 మార్చిన వార్త ప్రచురించడం జరిగింది. ఇప్పటి వరకు అక్రమ నిర్మాణంపై అధదికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆపై అధికారులు ఎలక్షన్ డ్యూటీ అని తప్పించుకున్నారు. ఇదే అదునుగా స్థానిక నాయకులూ కొంతమంది విలేకరుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించేందుకు కురుక్షేత్ర2024

### జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్




బంజారాహిల్స్ న్యూడ్, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతో దోహదం జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ అన్నారు. బంజారాహిల్స్‌లోని జవహర్లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో కురుక్షేత్ర 2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతియేటా తమ కాలేజీ నుంచి కురుక్షేత్ర పేరుతో ఆర్కిటెక్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 10 ఆర్కిటెక్ కాలేజీల నుంచి విద్యార్థులు 12 రకాల క్రీడల్లో మూడు రోజుల పాటు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. క్రీడలతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, జర్నలిజం, డిజైనింగ్, ఫొటోగ్రఫీ రంగాల్లో కూడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజే స్తామని తెలిపారు. గత పదేళ్ళుగా ఈ కురుక్షేత్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్ఐఏఎస్ ప్రిన్సిపాల్ శాలిని, కోఆర్డినేటర్ ఏకే సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావు గౌడ్‌కి పెరుగుతున్న ప్రజాదారణ



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ లోనిలాల పెట్ , ఉసికే బావి , వినోభా నగర్ తో పాటు పలు కాలనిలలో పాదయాత్ర చేసి బి.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అభ్యర్థించారు. ఈ పాదయాత్రలో కార్యకర్తలు ప్రజలు జై తెలంగాణ , జై కేసీఆర్ , జై పజ్జన్న నినాదాలు సికింద్రాబాద్ ప్రాంతం అంతా మారుమోగింది. బస్తి నుండి బంగ్లా వరకు పద్మారావు గౌడ్ కి ఓటు మీకే వేస్తామన్న సికింద్రాబాద్ నియోజవర్గ ప్రజానీకం.అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తార్నాక డివిజన్ లో కొంత మంది పదవులకు ఆశపడి ఇతర పార్టీలోకి వెల్లినంత మాత్రాన బి.ఆర్.ఎస్ పార్టీ కి పెద్ద నష్టం ఏం జరిగింది లేదు అని పార్టీ ని వదిలి వెళ్ళిన వారి కంటే ఇంకొక పది మంది కొత్త లీడర్ లు వుట్టుకొస్తారు అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తార్నాక డివిజన్ లో రోడ్ లు మంచిగా చేసుకున్నాం అని , మంచి నీటి సమస్య లేకుండా చేసిన మని వివరించారు. తార్నాక డివిజన్ లో ప్రతి కుటుంబం తమకు సన్నిహితంగా ఉన్న వారే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు చెప్పిన హామీలు ఏవి సమర్థవంతంగా చేపట్టలేకపోయారు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వరుసగా అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించిన మీరు అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బి.ఆర్.ఎస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ త్రినేత్ర గౌడ్ , యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్ గౌడ్ , కిరణ్ గౌడ్ , కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### - నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం హోటల్ ఎస్వీఎం గ్రాండ్, ఆల్విన్ క్రాస్ రోడ్స్ మియాపూర్లో జరిగింది. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సలహాదారు డా. సత్యం శ్రీరంగం, వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కొత్త ఎక్సిక్యూటివ్ కమిటీని కొత్తగా చేరిన సభ్యులను పరిచయం చేసారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లక్ష్మీనారాయణ, నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా డా. సత్యం శ్రీరంగం నియమించినందుకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలహాదారు డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, చైర్మన్ ప్రేమ కుమార్, వైస్ చైర్మన్ వడ్డేపల్లి రంగారావు, సలహాదారులు చెన్నారెడ్డి, నర్రా నాగేశ్వర రావు, ట్రెజరర్ సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మన్నే రవి, వెలువోలు శ్రీనివాస రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, ధీరజ్ కుమార్ పెద్దఎత్తున బిల్డర్స్ పాల్గొన్నారు.



### గడ్డం శ్రీనివాస్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి

# భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు-ప్రజలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ తన నామినేషన్ దాఖలు పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించుకుగాను బయలుదేరినప్పుడు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్. పార్టీ శ్రేణులు,అభిమానులు,స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు బ్రహ్మరథం పట్టారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మాటలుచెప్పి,అధికారంలోకి వచ్చిందని, బి.ఆర్.ఎస్. పాలనలో అమలు చేసిన పథకాలను సక్రమంగా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని ఆయన విమర్శించారు.

# డివిజన్ వారిగా పేరు నమోదు ప్రక్రియ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ కి మద్దతుగా సనత్ నగర్ నియోజకవర్గం తరవున ప్యాట్నీ లోని ఎస్బిఐటి కాలేజ్ ఆడిటోరియంలో మాజీ మంత్రి , ఎం.ఎల్.ఏ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అన్ని డివిజన్ లకు సంబంధించి సన్నాహక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ వారీగా పేరు నమోదు చేసే ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్ గోపాల్ డివిజన్ నుండి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మలేరియా దినోత్సవ ర్యాలీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మూసాపేట సర్కిల్ ఎంటోమొలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ రమేష్ కూకట్ పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృాఎష్ణయ్య, ఎస్ డబల్ ఎం ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ర్యాలీ కూకట్ పల్లి జోనల్ కార్యాలయం బయలుదేరి వివిధ కాలనీలలో దోమల నివారణ వాటి నుంచి వచ్చే వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఉప కమిషనర్లు మాట్లాడుతూ 2030 వరకు భారతదేశంలో మలేరియా ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలన్నారు. మలేరియా ను హాని కలిగించే ఆడ అనాలపీస్ దోమ మన ఇంటి పరిసరాల్లో స్థావరం ఏర్పాటు చేసుకొని రాత్రవూట మాత్రమే కుట్టడం జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూడాలని లార్వా లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ నగేష్ తిప్పర్తి, ఈ ఎఫ్ ఎ లు మహేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ లగ్జరీ వెకేషన్ ప్రాపర్టీ, కమర్షియల్ రిటైల్ స్పేస్‌ల కొనుగోలు

ERAAYA
Lifespaces Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎరయా లైఫ్స్పేస్ లిమిటెడ్ దాదావు 30 మిలియన్ల పెట్టుబడితో లోనావాలాలో లగ్జరీ స్టేకేషన్ ప్రాపర్టీని ఆతిథ్య వ్యాపార కొనుగోలులో మరియు అతిపెద్ద మాల్లో దాదావు 470 మిలియన్ల పెట్టుబడితో వాణిజ్య రిటైల్ స్థలాలను కొనుగోలు చేయడంలో జరుగుతున్న పరిణామాలను ఓ ప్రకటన ద్వారా తన ఖాతాదారులకు తెలియజేసింది . భారతదేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రమైన పంజాబ్కు నడిబొడ్డున ఉన్న చండీగఢ్లోని ఉపగ్రహ నగరమైన మొహాలీలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉంది, ఇది ఆతిథ్య వ్యాపారాన్ని విస్తరించడంలో మరియు వృాఎద్ధి సంభావ్య వ్యాపార ప్రాంతాలలో తన పోర్ట్ఫోలియోను విస్తరించడంలో ఎంతో దోహదం చేస్తుంది అని పేర్కొంది.ఎరయా లైఫ్స్పేస్ లిమిటెడ్ దాని డిజైనర్, లగ్జరీ స్టేకేషన్ ప్రాపర్టీల కోసం లొకేషన్ల ఎంపిక విజృాఎంభిస్తున్న లీజర్ టూరిజం మార్కెట్పై తీవ్రమైన అవగాహనను మరియు వివేకం గల ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మక విధానాన్ని అవలంబిస్తున్నట్లు కూడా తెలిపింది.

# శ్రీసాయినాథా దేవాలయంలో ప్రత్యేక పూజలు- అన్నదానం నిర్వహించిన డి.ఎం.సి. రాధా రాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం ఉదయం రాజేంద్రనగర్ డి.ఎం.సి. రాధా రాణి ప్రత్యేకంగా శ్రీషిర్డీ సాయినాథా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు శ్రీగణేష మహరాజ్ పంతుడు ప్రత్యేకంగా డి.ఎం.సి. రాధా రాణికి హారతి ఇచ్చి,ఆశీర్వదించి,తీర్థ,ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాల్‌రాజ్,ఆశోక్‌కుమార్,నీలకంఠం,కృష్ణా యాదవ్,కిశోర్,కాశీ విశ్వనాథ్‌తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కాసుల ఆంజనేయులు గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను అధిష్టానం ప్రకటించిన సందర్భంగా తీన్మార్ మల్లన్నతో పాటు కాసుల ఆంజనేయులు గౌడ ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలి

### – సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాజకీయ వ్యాపారస్తులను ఓడించాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. గురు వారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెరుపల్లి సీతారాములు పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి భువనగిరి నియోజకవర్గ ప్రజలను కాలుష్యం బారి నుండి కాపాడాలని పంటలు, ఆహార ధాన్యాలు, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రలు చేసి పోరాటాలు చేసి ప్రజా సమస్యలపై గలమెత్తిన వ్యక్తి ఎండి జాంగిర్ అని అన్నారు. ఈసారి ఎన్నికల్లో అవకాశవాద కాంగ్రెస్ ను మతోన్మాద బిజెపిని ఏర్పాటు వాద బీఆర్ఎస్‌ని ఓడించాలని ఒక్కసారి సిపిఎం పార్టీకి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ, మండల నాయకులు గోశిక కరుణాకర్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలరాజు, బి.నరసింహ, వెంకటేశం, దొడ్ల అండాలు, నాగలక్ష్మి, దొడ్ల శంకరయ్య, బిక్షం, బాబు తదితరులు పాల్గొన్నారు.

### చేనేత పరిశ్రమ సంక్షోభానికి కారణమైన

# బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ మొత్తం సంక్షోభంలో కూరుకపోవడానికి కారణమైన కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెలంగాణ గత టిఆర్ఎస్ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము అని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ అన్నారు. గురువారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ సంక్షోభానికి మరియు వస్త్ర పరిశ్రమ ధ్వంసం కావడానికి బిజెపి ప్రభుత్వమే కారణం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో చేనేత కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ చేనేత బోర్డుని మహాత్మా గాంధీ గుణకర్ బీమా యోజన ఐసిఐసిఐ లాంబార్డు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ హౌస్ కం వర్క్ షెడ్ ఇతర పథకాలని రద్దు చేసింది అంతేకాకుండా చేనేత వస్త్రాలపై 12 శాతం జీఎస్టీని విధించి చేనేత కార్మికుల వద్ద దోచుకొని కార్పోరేట్ శక్తుల జేబులు నింపుతూచేనేత పరిశ్రమను బిజెపి ప్రభుత్వం చావు దెబ్బతీసింది నేటి చేనేత పరిశ్రమ సంక్షోభానికి కారణమైన బీజేపీ నాయకులు మరియు భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ చేనేతకు బిజెపి భరోసా అంటూ చేనేత కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు దీనిని చేనేత కార్మికులు అర్థం చేసుకొని బిజెపికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. గతంలో రాష్ట్రంలో పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ బాలనగర్ లోఉన్న చేనేత సహకార సంఘాల భూమిని కార్మికుల ఆస్తులనుతాకట్టు పెట్టి అప్పు తీసుకువచ్చిచేనేత కార్మికులకు యారన్ సబ్సిడీ డబ్బులను కార్మికుల అకౌంట్లో వేసి మేము చేనేత కార్మికులని ఆదుకున్నామ గొప్పలు చెప్పుకుంటున్నది గత పది సంవత్సరాలుగా ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరపకుండా కాలయాపన చేస్తూ ఎంక్వయిరీ అంటూ సహకార వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన నాలుగు నెలలుగా చేనేత కార్మికుల మరియు పరిశ్రమని ఆదుకోవడం కోసం ఒక ప్రయత్నం కూడా చేయకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది గడచిన నాలుగు నెలలు లోనే ముగ్గురు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం ప్రభుత్వం చేనేత పట్ల ఎంత మొండి వైఖరితో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు చేనేత సహకార సంఘాలలో పేరుకుపోయిన వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడం వల్ల సహకార వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నది. మాటల్లోనే చేనేతకు చేయూతనిస్తు ఆచరణలో మాత్రం చేనేతకు మరణ శాసనాలని రాస్తున్న బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి చేనేతను కాపాడుకోవాలని చేనేత కార్మికుల మరియు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించి పోరాడి ప్రజలకి అందుబాటులో ఉండే పేదల పార్టీ సిపిఎం పార్టీ చేనేత కార్మికుల సమస్యల పైన ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలకి అందుబాటులో ఉంటున్నది అటువంటి సిపిఎం పార్టీ అభ్యర్థిఅభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించుకొని పార్లమెంటులో కార్మికుల గొంతును వినిపించే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడి బాల నరసింహ, మండల కార్యవర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి, మంచాల మధు, పట్టణ కమిటీ నాయకులు అనిల్ రెడ్డి, వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పర్యటన

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండలంలో పర్యటించినట్లు మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల ప్రజలు భారీగా స్వాగతం పలకాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

### ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# కెసిఆర్ రోడ్ షోకు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు





యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువన గిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకు ప్రచారంలో భా గంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ నిర్వహిస్తున్న రోడ్ షో ప్రచార కార్యక్ర మానికి భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ర్యాకల శ్రీని వాస్ ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ శ్రేణు లు కార్యకర్తలు ముందు గా బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ రోడ్ షోకు పెద్ద ఎత్తున గ్రామం నుండి వెళు తున్నామని రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను అత్యధిక అత్యధిక ఓట్లు వేసి గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, రమేష్, ఎస్.కె.జహంగీర్, ఎస్.కె.యాఖుబ్, నర్సింహా, దేవినూర్ బాలయ్య, కె.వెంకటేష్, ఎస్.కె.బషీర్, ఎస్.కె.హైమద్, లక్ష్మిమాన్. రాజవిలి బాలరాజ్, నవీన్, సుధాకర్, ఎస్.కె.షరీఫ్. మహబూబ్. అమీర్. నరేష్. ఉమేషి భిక్షపతి, ఖాజా, భాషా, రహమాన్.కిరణ్ కుమార్, బి మహేష్. మహేష్ వెంకటేష్, హరికృష్ణ కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గిరిజన బిడ్డ బర్మావత్ అనిల్

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీవిద్య – కవిత కళాశాలలో విద్యనభ్యసించి, జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గిరిజన బిడ్డ బర్మావత్ అనిల్‌ను కళాశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. బాలాజీనగర్‌కు చెందిన మోతీలాల్, కైకా దంపతుల కుమారుడు అనిల్ జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ఫలితం 276వ ర్యాంక్ సాధించడం పట్ల ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోట్యా నాయక్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి అనిల్‌ను అభినందించారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీవిద్య, కవిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

జేఈఈ మెయిన్స్‌లో శ్రీవిద్య, కవిత విద్యార్థులు యశ్వంతాచారి,, బి అనిల్, షేక్ అశిష్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మంచి పర్సంటైల్ సాధించినట్లు కరస్పాండెంట్ మాదల శ్రీధర్, ప్రిన్సిపాల్స్ కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, గద్దె రఘులు తెలిపారు. కోట్య నాయక్, రాము నాయక్, మ్యాథ్స్ రాంబాబు, కెమిస్ట్రీ రాంబాబు, ఫిజిక్స్ రమేష్, లవణ్ కుమార్ పాల్గొన్నారు.

